ములుగులో నినాదాలు చేస్తున్న జడ్పీ మాజీ వైస్‌పర్సన్ నాగజ్యోతి, కార్యకర్తలు

చిట్యాల : బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

రేగొండ : అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

మహదేవపూర్ : బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

నిర్బంధకాండ..

ఎక్కడికక్కడే ములుగు, భూపాలపల్లి బీఆర్ఎస్ నేతల అరెస్టులు

- నిరసన తెలుపకుండా పోలీస్ స్టేషన్లకు తరలింపు
- సొంత పూచీకత్తుపై విడుదల చేసిన పోలీసులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : ప్రజా పాలనలో ప్రశ్నించే గొంతుకలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ నిర్బంధకాండ కొనసాగిస్తున్నది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి, కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ నిర్బంధించారు. అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం వారిని సొంత పూచీకత్తుపై సాయంత్రం వదిలేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలపై ప్రజల పక్షాన నిలదీస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎ మ్మెల్యేలపై కాంగ్రెస్ నాయకులు ఫ్యాక్సనిజం, గూండాగిరి చేస్తున్నారని అన్నారు. దాడి జరిగాక కౌశిక్‌రెడ్డి ఇంటికి పరామర్శకు వెళ్తున్న మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, గంగులకమలార్‌లతో పాటు, ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. మాది ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. పద్ధతి మార్చుకోవాలన్నారు.


ములుగు రూరల్ : ములుగులోని తెలంగాణ భవన్ వద్ద నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గణపురం : పార్టీ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలు సాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి రవిని ఎస్సై రేఖ అశోక్ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

చిట్యాల : పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్, నాయకులు కర్రె అశోక్‌రెడ్డి, జన్నె యుగేంధర్, పాండ్రాల వీరస్వామి, కట్కూరి రాజేందర్, మొలుగూరి రాకేశ్, దామెర రాజును అదుపులోకి తీసుకొని పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

రేగొండ : బీఆర్ఎస్ నేతల ఇండ్లకు వెళ్లి వారిని పోలీసులు అరెస్టు చేశారు. వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, నాయకులు కొల్గూరి రాజేశ్వర్‌రావు, సామాల పాపిరెడ్డి, గోగుల చంద్రాకర్‌రెడ్డి, గంపల లింగయ్య, పెండల భాస్కర్, దగ్గు వెంకటేశ్వర్‌రావు, బండి రమేశ్ ఉన్నారు.

కాళేశ్వరం : కాళేశ్వరంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగునూరి రమేశ్, నాయకులు మోహన్‌రెడ్డి, కావేరి చందును ఎస్సై చక్రపాణి అరెస్టు చేశారు.

మహదేవపూర్ : బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, మాజీ ఉప సర్పంచ్ శ్రీహరి, యూత్ అధ్యక్షుడు రెవెల్లి రాజశేఖర్, తిప్పిరి రవిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

టేకుమట్ల : బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు హైదరాబాద్‌కు వెళ్తున్న నాయకులను ఎస్సై ప్రసాద్, ఏఎస్సై అమరేందర్‌రెడ్డి ముందస్తు అరెస్ట్ చేశారు. వారిలో మాజీ వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేశ్, బందెల నరేశ్, దొడ్ల కోటి, సందీప్ ఉన్నారు.

కృష్ణకాలనీ : హైదరాబాద్ వెళ్తున్న బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారిలో పార్టీ భూపాలపల్లి అ ర్బ న్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, మున్సిపల్ కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్, నాయకులు మాడ హరీశ్‌రెడ్డి, లట్ట రాజబాబు, కరాటే శ్రీనివా స్, సింగరేణి చిరంజీవి, కరీం, గణేశ్, స్వామి ఉన్నారు.

ములుగురూరల్ : ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గండ్ర కోట సుధీర్‌యాదవ్, పోరిక గోవిందర్‌నాయక్, పాలెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ములుగులోని బీఆర్ఎస్ భవన్ నుంచి నాయకులు హైదరాబాద్‌కు వెళ్లే క్రమంలో ములుగు పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో నా యకులు సాని కొమ్ము ఆదిరెడ్డి, కవ్వంపెల్లి బాబు, భాస్కర్, గణేశ్, కల్యాణ్, చుక్కయ్య, అంకూస్, కుమార్, లింగమూర్తి, మహేశ్, రాజు పాల్గొన్నారు.

మంగపేట : మండలంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేశ్, బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వెంకటాపురం(నూగూరు) : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు, అధికార ప్రతినిధి దామోదర్, నాయకులు శ్రీనివాస్, వివేక్, శివకృష్ణ, రవి, రాకేశ్, సాయి, సతీశ్, రామకృష్ణ అరెస్టయిన వారిలో ఉన్నారు.

గోవిందరావుపేట : హైదరాబాద్‌కు వెళ్లకుండా పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. వారిలో మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహనాయక్, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఏటూరునాగారం : మండలంలోని బీఆర్ఎస్ నా యకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వారిలో పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్‌గౌడ్, మండల మాజీ అధ్యక్షుడు కూనూర్ మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు, వావిలాల రాంబాబు, రామన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇట్టెం నాగరాజు, పాలకుర్తి శ్రీనివాస్, కాళ్ల రామకృష్ణ ఉన్నారు.

కన్నాయిగూడెం : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు వెళ్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో నాయకులు సుబ్బుల సమ్మయ్య, కిశోర్, వెంకటేశ్, జగన్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

గణపురం : అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నాయకులు

కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

టేకుమట్ల; అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

కృష్ణకాలనీ : భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో నాయకులు

మంగపేట : స్టేషన్‌లో అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

కన్నాయిగూడెం : పీఎస్‌లో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు సమ్మయ్య

ఏటూరునాగారం : అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

గోవిందరావుపేట : పస్రా పీఎస్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు నినాదాలు

వెంకటాపురం(నూగూరు) : పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్‌కు కాటారం విద్యార్థులు

కాటారం, సెప్టెంబర్ 13 : హనుమకొండ జేఎన్ఎస్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కాటారం గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల రామడుగు జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలుర టోర్నమెంట్, ఎంపిక పోటీలు జరగగా, అందులో కళాశాలకు చెందిన క్రీడాకారులు డీ చరణ్, బీ భరత్, బీ అజయ్‌లు ప్రతిభ కనబర్చి ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టులో స్థానం సంపాదించారు. దీంతో ఈనెల 14 నుంచి 16 వరకు వరంగల్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ బీ లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పీడీ మహేందర్, పీఈటీ శ్రీనివాస్, కోచ్ వెంకటేశ్ విద్యార్థులను అభినందించారు.

వేప చెట్టుకు కల్లు

రేగొండ, సెప్టెంబరు 13 : గోరికొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలోని వేప చెట్టుకు మూడు రోజుల నుంచి కల్లు పారుతున్నది. ఇది గమనించిన గ్రామస్తులు శుక్రవారం బిందెను కట్టారు.

వేపచెట్టుకు కల్లు కోసం అమర్చిన బిందె

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

నేడు 14సబ్ స్టేషన్‌లలో విద్యుత్ కోతలు

ములుగురూరల్, సెప్టెంబర్ 13 : ములుగు పట్టణంలోని 33కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం నేడు ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని 14సబ్ స్టేషన్‌లలో ఉదయం 9గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు ఆ శాఖ డీఈ నాగేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు, వెంకటాపూర్, వెల్తుర్లపల్లి, గోవిందరావుపేట, పస్రా, కన్నాయిగూడెం, మల్లంపల్లి, పందికుంట, మేడారం, కాటాపూర్, రామన్నగూడెం, కమలాపూర్, మంగపేట, మల్లూరు విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలోని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. వినియోగదారులకు తమకు సహకరించాలని ఆయన కోరారు.

'ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి'

ములుగురూరల్, సెప్టెంబర్ 13 : ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో ప్రజాపాలన వేడుకలపై సమీక్ష నిర్వహించారు. ఈ నెల 17వ తేదీన కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావు, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

రైతులను పక్కదోవ పట్టించేందుకే హై'డ్రామాలు'

కాటారం, సెప్టెంబర్ 13 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ముఖ్యంగా రైతుల దృష్టి మళ్లించేందుకే హైడ్రామా ఆడుతుందని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిల్ల కిరణ్, జక్కు శ్రావణ్ అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఇస్తామన్న రైతుబంధు, భరోసాతోపాటు రుణమాఫీ ఏమైనట్టు అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక ఎకరాకు రూ.15వేల చొప్పున పెట్టుబడి సాయం చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఊసేత్తడం లేదనీ, పోనీ గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10వేల సాయం నైనా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల పథకాల నుంచి ప్రజలను పక్కదోవ పట్టించడం కోసం అనేక రాజకీయ కుట్రలకు పాల్పడుతుందని ఆరోపించారు.

గీత కార్మికులకు టాపింగ్ టెస్ట్

వెంకటాపూర్, సెప్టెంబర్ 13 : మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో శుక్రవారం గీత కార్మికులను ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో టాపింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి గీతకార్మికుడు సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. గీతకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీ నివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు దొమ్మాటి సదయ్యగౌడ్, గ్రామ అధ్యక్షుడు గట్టు శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు మల్లయ్య, మాజీ సర్పంచ్ గట్టు కుమార్‌గౌడ్, సదానందం, రమేశ్, రవీందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

తాడ్వాయి, సెప్టెంబర్ 13 : రోడ్డుదాటుతున్న వ్యక్తిని వేగంగా వస్తున్న ఇసుక లారీ ఢీకొట్టడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్లాపురం గ్రామానికి చెందిన రామ్మోహన్‌రావు శుక్రవారం ఉదయం పాలు తీసుకువచ్చేందుకు రోడ్డు దాటుతున్న క్రమంలో భూపాలపల్లి నుంచి మంగపేట మండలంలో ఇసుక లోడింగ్‌కు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో రామ్మోహన్‌రావుకు తీవ్ర గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ స్థానిక యువకులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. రామ్మోహన్‌రావును ములుగు ఆస్పత్రికి అక్కడి నుంచి వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు.

ప్రత్యేక అధికారులకు జీపీ విధులపై అవగాహన ఉండాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 13: గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు జీపీ విధులపై సమగ్రమైన అవగాహన ఉండాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజక వర్గ పరిధి గ్రామ, మండల ప్రత్యేకాధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్‌ల మాదిరిగానే ప్రత్యేకాధికారులకు అధికారాలు కల్పించినట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం కార్యదర్శులతో మాట్లాడి గ్రామాల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అన్ని శాఖల సిబ్బందితో తరచూ సమీక్షలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. సర్పంచ్ ఎన్నికలు జరిగే వరకు పూర్తి స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. గణేశ్ నిమజ్జనం, దసరా, సద్దుల బతుకమ్మ పండుగలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పంట నష్టం, వరద ప్రభావిత నష్టాలను అంచనా వేసి కలెక్టర్‌కు నివేదిక అందించాలన్నారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

వాహనం ఢీకొని ఒకరి మృతి

వాజేడు, సెప్టెంబర్ 13 : గుర్తుతెలియని వాహనం ఢీ కొని ఒకరు మృతి చెందినట్లు ఎస్సై రుద్రారపు హరీశ్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. మండపాక గ్రామానికి చెందిన తోలెం పాపారావు(50) మండపాక నుంచి వెంకటాపురం మండలంలోని మహితాపురం గ్రామానికి జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. జగన్నాథపురం-మండపాక గ్రామాల మధ్య రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం వైద్యశాలకు తరలించామన్నారు. మృతుడి అన్న సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పంట కాల్వల గండ్లు పూడ్చేదెప్పుడో

ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతన్నలు

గోవిందరావుపేట, సెప్టెంబర్ 13 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు ప్రధాన కాల్వల తోపాటు చిన్న కాల్వలకు గండ్లు పడిన విష యం విదితమే. 15రోజులు కావస్తున్నా ఐబీ అధికారులు గండ్లు పూడ్చకపోవడంపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరి పైరు పొట్ట దశలో ఉన్నందున సమయానికి నీరు అందక తీవ్ర నష్టం వాటిల్లనున్నదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల బాధను ఐబీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మండిప డుతున్నారు. చల్వాయి బురదన్‌పాయ, ఊర కాల్వల గండ్ల విషయంపై ఆయా రైతులు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని వారు కోరారు.

గండి పడిన బురదపాయ

సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

ములుగురూరల్/మంగపేట/వాజేడు/ఏటూరునాగారం/కృష్ణకాలనీ, సెప్టెంబర్ 13 : ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన సీపీఎం నాయకుడు సీతారాం ఏచూరి మృతి బాధాకరమని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ, సీపీఎం పార్టీ నాయకులు అన్నారు. ఆయన మృతికి పలువురు నాయకులు శుక్రవారం తమ సంతాపాన్ని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన లేని లోటు కమ్యూనిస్టుల ఉద్యమాలకు పూడ్చలేనిదని అన్నారు. ములుగు అంబేద్కర్ సెంటర్‌లో సీతారాం ఏచూరి చిత్రపటానికి ఆయా పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గపూర్ పాషా, సీపీఐ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు జన్ను రవి, నాయకులు ప్రసాద్, రవిగౌడ్, ప్రవీణ్, దేవేందర్, రవీందర్, రాజు, సాగర్, భిక్షపతి, కొమురయ్య ఉన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సీతారాం ఏచూరి వంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం బాధాకరమని మంత్రి సీతక్క అన్నారు. ములుగులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమే ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంగపేట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం సీనియర్ నాయకుడు ఎల్‌పీ ముత్యాలు, మండల కార్యదర్శి జాగటి చిన్నా, పలువురు నాయకులు పాల్గొన్నారు. వాజేడు మండలంలోని గుడిసెల కేంద్రం వద్ద శుక్రవారం సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, ఎండీ దావూద్, కొప్పుల రఘుపతి, దామోదర్, కృష్ణబాబు, ముత్తయ్య, దేవయ్య పాల్గొన్నారు.

ఏటూరునాగారం డిగ్రీ కాలేజీ వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీఎల్ రవి, డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ, నాయకులు సందీప్, సోయం ఉదయ్, గణేశ్ పాల్గొన్నారు. భూపాలపల్లి పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేశ్, శేఖర్, మహేందర్, రజిత, లింగయ్య, లక్ష్మయ్య, ఉదయ్, రాధమ్మ పాల్గొన్నారు.

ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క

కృష్ణకాలనీలో నివాళులర్పిస్తున్న నాయకులు

రామప్పలో లడ్డూపులిహోర వేలం పాట

ఆలయానికి రూ.4లక్షల11వేల ఆదాయం

వెంకటాపూర్, సెప్టెంబర్ 13 : పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంలో లడ్డు, పులిహోర వేలం పాట నిర్వహించగా రూ.4లక్షల11వేల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సీల్డ్ కం బహిరంగ వేలం పాట నిర్వహించారు. హుజూరాబాద్‌కు చెందిన బొమ్మకంటి అయ్యప్ప రూ.4లక్షల11వేలకు వేలం దక్కించుకున్నట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్, సిబ్బంది అవినాష్‌రెడ్డి, మార్క సంతోష్, గుడిమల్ల సంతోష్, దామోదర్, రత్నకుమారి పాల్గొన్నారు.

చెట్ల దుంగల సర్వే ముమ్మరం

తాడ్వాయి, సెప్టెంబర్ 13 : మండలంలోని మేడారం రోడ్డులో సుడిగాలి సృష్టించిన విధ్వంసంలో ధ్వంసమైన చెట్ల సర్వేను అటవీ శాఖ అధికారులు ముమ్మరం చేశారు. సుమారు 500ఎకరాల్లో చెట్టు నేలవాలినట్లు అధికారులు ప్రాథమిక సర్వేలో తేల్చారు. మొత్తం దుంగల కొలతలను సేకరించిన అనంతరం జరిగిన నష్టంపై ఒక అంచనాకు రానున్నారు. ఈ మేరకు సుమారు 220మంది అటవీ సిబ్బందితో గత 15రోజులుగా ముమ్మరంగా సర్వే నిర్వహిస్తున్నారు. మరో 15రోజుల్లో సర్వేను పూర్తి చేసి జరిగిన నష్టాన్ని అంచనా వేయనున్నట్లు రేంజ్ అధికారి కృష్ణవేణి తెలిపారు.

కార్గో సెంటర్ ప్రారంభం

వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 13 : మండలకేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు సెంటర్‌లో టీజీఎస్ ఆర్టీసీ కార్గో పార్సిల్ సెంటర్‌ను ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సరిరామ్ ప్రారంభించారు. కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రవి, ఆర్టీసీ కంట్రోలర్ సతీశ్ ఉన్నారు.

19న ఉచిత కంటి ఆపరేషన్లు

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 13 : జిల్లాలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19న ఉచిత కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి చూపుతో బాధపడుతున్న వారిని కరీంనగర్ కంటి దవాఖానకు తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేపించి, కంటి అద్దాలు ఫ్రీగానే ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బస్సు సౌకర్యం కూడా ఉచితమే అన్నారు. వివరాకు 9391075767ను సంప్రదించాలన్నారు.

ప్రైవేట్ దవాఖానల తనిఖీ

కాటారం, సెప్టెంబర్ 13 : మండలకేంద్రంలోని ప్రైవేట్ దవాఖానలను జిల్లా ఎపిడమిక్ ప్రత్యేక బృందం శుక్రవారం తనిఖీ చేసింది. జ్వర పీడితులకు అందుతున్న సేవలను పరిశీలించింది. ఎక్కడైనా డెంగ్యూ జ్వరాలు వచ్చినట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆస్పత్రుల నిర్వాహకులకు సూచించారు. అలాగే పరీక్షలకు సంబంధ